క్లుప్తంగా

నీలమణి దుర్గమ్మకు చల్లదనం



ముర్రాటలు తీసుకొని వెళ్తున్న మహిళలు

ఎల్.ఎన్.పేట: మండల కేంద్రంలో కొలువైన నీలమణి దుర్గ అమ్మవారికి ముర్రాటలు పోసి చల్లదనం చేశారు. లక్ష్మీనర్సుపేట గ్రామంలో వంశధార నదీతీరంలో కొలువైన బంగారమ్మ తల్లి అమ్మవారి పెద్ద పండగలు సందర్భంగా పంచాయతీ పరిధిలోని మండల కేంద్రంలో నీలమణి దుర్గమ్మకు ముర్రాటలు మంగళ వారం సమర్పించారు. పంచాయతీ పరిధిలోని దక్షిణ అమ్మవారు, తరణి అమ్మవారులకు మహిళలు ముర్రాటలు పోసి చల్లదనం చేయ టంతో పాటు ప్రసాదాలను సమర్పించారు. ఈనెల 28వ తేదీ వరకు బంగారమ్మ తల్లి పెద్ద పండగలను నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి పండగలకు వచ్చే భక్తులకు, బంధువులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

వరి విత్తనాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



సురేష్ కుమార్

జలుమూరు: రానున్న ఖరీఫ్ సీజన్ కోసం రైతులు పచ్చిరొట్టతో పాటు వరి విత్తనాలు కోసం ఆయా రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.సురేష్ కుమార్ సూచిం చారు. ఈ మేరకు స్థానిక వ్యవసాయ కార్యాల యంలో విలేకరులతో మంగళవారం మాట్లా డారు. ఖరీఫ్ పనులు ప్రారంభం నేపథ్యంలో రైతులు ఏ రకాలు విత్తనాలు కావాలో ముం దుగా తెలియజేస్తే, అటువంటి విత్తనాలు అం దుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో త్రివిక్రమరావు

కొత్తూరు: మండలంలోని ఓంగ్రుజోల, మద నాపురం, శోభనాపురం గ్రామాల్లో జరుగు తున్న ఉపాధి పనులను ఎంపీడీవో పి.త్రివిక్ర మరావు మంగళవారం పరిశీలించారు. ఉపాధి వేతనదారుల మస్టర్లను పరిశీలించారు. పనులకు రాని వేతనదారులకు హాజరువేస్తే చర్యలు తప్పవని క్షేత్ర సహాయకులకు హెచ్చరించారు. పనుల్లో వేతనదారులు సమయంపాలన పాటిం చాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉం డడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

జూన్ 19 వరకు 144 సెక్షన్

కొత్తూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జూన్ 19 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తహసీల్దార్ ఎంపీ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపా రు.కుంటిభద్ర, మాతల, బమ్మిడి, మెట్టూరు, దిమిలి, వసప గ్రామాల్లోని అన్ని పోలింగ్‌స్టేష న్లను సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లుగా గుర్తిం చడం జరిగిందన్నారు. ఈ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నం దున మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని స్పష్టం చేశారు.

రక్తదానంతో ప్రాణదానం



రక్తదానం చేస్తున్న ఔత్సాహికులు

శ్రీకాకుళం కల్చరల్: ఒక వ్యక్తి చేసే రక్తదానంతో ఇద్దరి ప్రాణాలను నిలబెట్టవచ్చని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. స్థానిక రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ జన్మదినో త్సవం సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానంపై ఉన్న అపోహలను విడనాడాలన్నారు. రక్తదానం చేసిన 120 రోజులలో కొత్త రక్తం వస్తుంద న్నారు. రక్తదానం చేయడం వలన అనేక వ్యాధులు నయమవుతాయని వివరించారు. ఏఓఎల్ ప్రతినిధులు కె.ఎస్.ఎన్.మూర్తి, బి.వి. రవిశంకర్, వి.సుధారాణి, అందవరపు సునీల్ తదితరులు రక్తదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలోని రోగు లకు సకాలంలో రక్తం అందించడానికి యువ కులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

జుంబా డాన్స్‌పై అవగాహన

శ్రీకాకుళం అర్బన్: మనిషికి చురుకైన ఫిట్‌నెస్ కోసం జుంబా డాన్స్ ఎంతో ఉపకరిస్తుందని వాకర్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. శ్రీకాకుళం లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నడక సం ఘాల ఆధ్వర్యంలో జుంబా డాన్స్‌పై మంగళ వారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా నడక సంఘాల ప్రతినిధులు మాట్లాడు తూ.. శరీరంలో రక్త ప్రసరణ సక్రమంగా జరగ టానికి ఈ డాన్స్ ఎంతో మేలు చేస్తుందన్నారు. రక్తంలో ఆక్సిజన్ స్థాయిని మెరుగు పరచ డానికి ఉపయోగపడే ఏకైక సాధనం జుంబా డాన్స్ అని ఆదిత్య వాకర్స్ క్లబ్ ప్రతినిధి హరికా అన్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గేదెల ఇందిరా ప్రసాద్, వాకర్స్ ఇం టర్నేషనల్ 102 సంస్థలు డిప్యూటీ గవర్నర్ శాసపు జోగినాయుడు పాల్గొన్నారు.



జగన్నాథస్వామి దేవాలయం



ఉమాకామేశ్వర ఆలయం



సత్యసాయి గీతా జ్ఞాన మందిరం



త్రినాథ స్వామివారి దేవాలయం

దేవుళ్ల నిలయం

- బూర్జలో సకల దేవతల ఆలయాలు
- నిత్యం ఆధ్యాత్మిక శోభ

బూర్జ: సర్వదేవుళ్లు ఒకేచోట కొలువైతే ఆ ప్రాంతం ఆధ్యాత్మిక ప్రదేశంగా విరాజిల్లుతుంది. నిత్యం దేవుడి నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, హోమాలు, అర్చనలు, వేద పండితులతో గ్రామ మంతా పుణ్యక్షేత్ర వాతావరణం నెలకొంటుంది. గ్రామస్తులలో భక్తిభావం వెల్లువిరిసి అభివృద్ధికి నాంది పలుకుతుంది. వీటి అన్నింటికీ కేరాఫ్ అడ్రా స్‌గా మారుతున్న గ్రామం బూర్జ మండల కేంద్రం. సుమారు 3,046 జనాభా కలిగిన గ్రామంలో ఆధ్యా త్మిక భావనతో భక్తులు ఉండడమే కాకుండా, గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి భక్తి భావాలు కలిగి ప్రతి పూజనూ ఒక పండగలా జరుపుకోవడం ఆనవాయితీ.

దేవాలయాలకు పెట్టింది పేరు

ప్రతీ గ్రామంలో ఒకటి, రెండు దేవాలయాలు ఉం డడం సహజమే. కానీ బూర్జ గ్రామంలో మాత్రం దాదాపు అన్ని దేవుళ్ల దేవాలయాలు ఉంటాయి.



అభయాంజనేయ స్వామి దేవాలయం

జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు నిత్యం ఈ ఆలయాలను దర్శించుకుంటారు. గ్రామానికి ప్రారంభంలోనే నిర్మించిన రాధాకృష్ణ దేవాలయం, జగన్నాథ స్వామి దేవాలయం, కోదండ రామా లయం, ఉమాకామేశ్వర స్వామి దేవాలయం, అభయాంజనేయ స్వామి దేవాలయం, సుబ్ర హ్మణ్య స్వామి దేవాలయం, శనీశ్వర దేవాలయం, త్రినాథ స్వామిదేవాలయం, దుర్గమ్మ తల్లి, షిరిడి సాయిబాబా మందిరాలు నిత్యం భక్తులతో రద్దీగా ఉంటాయి.



గ్రామ దేవత అసిరితల్లి ఆలయం

భక్తులతో కిటకిట

గ్రామంలోని ప్రధాన రహదారిపై జగన్నాథస్వామి దేవాలయం ఉంది. ఈ దేవాలయానికి ప్రతిరోజూ రెండు పూటలు భక్తుల తాకిడి అధికంగా ఉంటుం ది. ప్రధాన అర్చకుడు గోపీశ్వర సాహు. ఈయన ఒడిశా రాష్ట్రం పర్లాఖిముండి గ్రామంలో గ్రాడ్యు యేషన్ వరకు చదువుకొని, అన్ని భాషల్లో నైపుణ్యం పొందారు. అన్ని గ్రంథాలు, పురాణాలు, పుస్తకాలు పఠనం చేసిన పరి/జ్ఞానం కలిగిన వ్యక్తి. శాస్త్రయోక్తం గా పూజలు చేస్తారని భక్తులలో నమ్మకం ఉంది. ఈ



గీతాజ్ఞాన మందిరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

దేవాలయానికి సుమారు 400 సంవత్సరాల చరిత్ర ఉంది. ఐదేళ్ల క్రితం దేవాలయ పునర్నిర్మాణం జరి గింది. ఈ దేవాలయానికి సుమారు 8 ఎకరాల 40 సెంట్ల విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూమి కూడా ఉంది. ప్రతీ ఏకాదశి, ద్వాదశి, కృష్ణ జన్మాష్టమి, రథయాత్ర మొదలగు సమయాల్లోనూ దేవాలయం రద్దీగా ఉంటుంది. అదేవిధంగా ఉమాకామేశ్వర ఆలయంలో నిత్యం దర్శనం, కుంకుమ పూజలు, రుద్రాభిషేకాలు ఉంటాయి. ఇది పురాతనమైన దేవాలయం. అలాగే కోదండ రామాలయానికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉంది.

గీతా జ్ఞాన మందిరం

ఈ మందిరానికి సేవలు ఉదయం సుప్రభాతం, నగర సంకీర్తన పూజ నిర్వహించడం జరుగుతుంది. ప్రతిరోజూ సాయంకాలం నామ సంకీర్తన భజన కార్యక్రమాలు 15 మందితో ఉంటాయి. ప్రతీనెల 9వ తేదీన అమృత ఆహార పథకంలో భాగంగా భో జన వసతి సుమారు 50 వరకు గర్భిణులకు, బాలిం తలకు, వారితో వచ్చిన సహాయకులకు అందజే యడం జరుగుతుంది.

ఆధ్యాత్మిక చింతన అవసరం



ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరం. నిత్య జీవితంలో కొంత సమయం ఆధ్యాత్మికకు కేటాయించాలి. జగన్నాథ స్వామి దేవాలయం లో నిత్య పూజలు, నిత్య పారాయణం జరుపు తూనే ఉంటాం. దీనివల్ల లోకశాంతి కలుగు తుంది. గురువులు పూరీ జగన్నాథ మందిరం నుంచి వచ్చి మాకు సలహాలు అందజేస్తారు.

– ప్రధాన అర్చకుడు గోపీశ్వర సాహు, బూర్జ గ్రామం

గ్రామానికి ప్రత్యేకత ఉంది



అన్ని ఆలయాలు కలిగిన మా గ్రామానికి ప్రత్యేక ఉంది. సత్యసాయి గీతా /జ్ఞాన మందిరంలో నగర సంకీర్తన, షోడసోపచార పూజ నిర్వహించడం జరుగుతుంది. ప్రతిరోజూ సాయంకాలం నామ సంకీర్తన భజన కార్యక్రమాలు 15 మందితో ఉంటాయి. నవంబర్ 23 తేదీన సత్యసాయి జయంతి జరుపుకోవడం ఆనవాయితీ. నిత్యం దర్శనా నికి సుమారు 50 కుటుంబాల వరకు వస్తుం టారు.

– గేదెల అప్పలనాయుడు, సేవాదళ సభ్యుడు, బూర్జ గ్రామం

రోడ్డు మలుపుతో ప్రమాదాలు



రోడ్డు మలుపు వద్ద పెరిగిన మొక్కలు

ఆమదాలవలస రూరల్: మండలంలోని చిన్నజొ న్నవలస గ్రామ సమీపంలో వంశధార కుడి కాలువ వంతెన వద్ద అలికాం–బత్తిలి ఏబీ రోడ్డులో మలుపులు కారణంగా పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతు న్నారు. మలుపుల వద్ద పిచ్చి మొక్కలు అధికంగా పెరగడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోడ్డు వద్ద రెండు మలు పులు కారణంగా ఇటీవల ద్విచక్ర వాహనాలు బోల్తాపడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు గాయపడ్డారు. మలుపులు కారణంగా ఎన్నో ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. ఎదు రుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ఇలా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు వాహనదారులు చెబుతున్నారు. ఆర్అం డ్‌బీ అధికారులు స్పందించి రోడ్డు మలుపుల వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని కోరు తున్నారు.

అలరించిన భక్తిగీతాలాపనలు



భక్తి గీతాలు ఆలపిస్తున్న గాయకులు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం నగరం కాకివీ ధిలో వేంచేసిన ముత్యాలమ్మతల్లి అమ్మవారి పండుగలో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన భక్తి గీతాలాపనలు ఆహూతులను అల రించాయి. విశాఖపట్నానికి చెందిన మన్మథ రావు, మంజుల ఆధ్వర్యంలో సర్వదేవతా మూర్తుల సంకీర్తనలు జరిగాయి. అలాగే ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారి దేవరను అధికసంఖ్యలో భక్తులు దర్శించుకు న్నారు. అమ్మవారికి పసుపు కుంకుమ, ముర్రా టలతో చల్లదనం చేశారు. కార్యక్రమంలో ఆలయ దమ్మల అర్చకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



దేవరను దర్శించుకుంటున్న భక్తులు



ముర్రాటలు ఇచ్చేందుకు వెళ్తున్న మహిళలు

సందడిగా ఎండల వారాలు



ఉర్లాంలో అమ్మవారి గుడివద్ద భక్తుల సందడి

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం, కోమర్తి, యారబాడు, లింగాలపాడు, వీఎన్‌పురంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ఎండల వారాలు సందడిగా నిర్వహించారు. అమ్మవారికి ముర్రాటలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వ్యవసాయ పనులు సక్రమంగా జరగాలని అమ్మవారిని కోరు కున్నారు.

‘ప్రశాంత వాతావరణానికి సహకరించాలి’



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న సీఐ ప్రసాదరావు

నరసన్నపేట: గ్రామాల్లో ప్రశాంతమైన వాతావర ణానికి ప్రజలు సహకరించాలని సీఐ బి.ప్రసాద రావు కోరారు. మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమావేశాన్ని మం గళవారం నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ పుర స్కరించుకొని ప్రతి ఒక్కరూ వివాదాలకు దూరం గా ఉండాలని, ఎటువంటి ఘర్షణలకు పాల్పడ వద్దని హెచ్చరించారు. రిజల్ట్స్ వచ్చాక గ్రామాల్లో ఎటువంటి హింసా కార్యక్రమాలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. ప్రధానంగా మాకివలస, గోపాలపెంట, పోతయ్యవలసలతో పాటు పలు గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులకు ప్రభుత్వ నిబంధనలు వివరించారు. సమావేశంలో ఎస్ఐ అశోక్‌బాబు తదితరులు పాల్గొ న్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

ఎచ్చెర్ల క్యాంపస్: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు కంప్యూటర్ పరి జ్ఞానం అవసరమని రీసోర్సు పర్సన్ ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. మండ లంలోని ధర్మవరం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ప్రస్తుతం ప్రాథమిక విద్య నుంచి సైతం ఆన్‌లైన్ తరగతులు వం టివి నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులకు బైజ్యూస్ కంటెం ట్‌తో కూడిన ట్యాబ్‌లను ప్రభుత్వం సరఫరా చేస్తోందని తెలిపారు. ఉన్నత విద్య మొత్తం కంప్యూటర్‌పైనే ఆధారపడి ఉంటుందని పేర్కొ న్నారు. ప్రస్తుతం పోటీ పరీక్షలు సైతం ఆన్‌లైన్ పద్ధతిలో జరుగుతు న్నాయని వెల్లడించారు. విజ్ఞానానికి మాత్రమే కంప్యూటర్లు వాడాలని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖ ర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

●మహాలక్ష్మికి కుంకుమార్చనలు



వైరముడి కవచధారణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: పీఎన్ కాలనీ సమీపంలోని నారాయణ తిరు మల స్వామివారి కల్యాణోత్సవా లలో భాగంగా మంగళవారం సాయంత్రం సామూహిక కుంకు మార్చనలు భక్తితో జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు గురు గుబెల్లి శ్రీనివాసులు నేతృత్వంలో భూనీళా సమేత వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా పూలతో అలంకరిం చి కల్యాణ మండపంపై ఉంచి పూజలు నిర్వహించారు. అనం తరం భక్తుల సమక్షంలో అమ్మ వారికి అష్టోత్తర, శతనామాలతో సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని వైరముడి కవచ ధారణలో భక్తులు దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో వేంకటరా మానుజ సేవాదళం సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.



కుంకుమ పూజలందుకున్న మహాలక్ష్మి అమ్మవారు